## క్రికెట్‌లో కడప క్రీడాకారిణి ప్రతిభ

**ప్రజాశక్తి - కడప**

డెహ్రాడూన్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో నిర్వహించిన బిసిసిఐ సీనియర్ ఉమెన్స్ ఛాలెంజర్ క్రికెట్ ట్రోఫీలో కడప క్రీడాకారిణి ఎన్.ఆర్. శ్రీ చరణిని టీం –బి జట్టుకు ఎంపికైంది. ఈనెల 25 నుంచి 27 వరకు జరిగిన సీనియర్ మహిళల ఛాలెంజర్స్ ట్రోఫీ మహిళల ఫస్ట్ క్లాస్ మల్టీ డే మ్యాచ్‌లో శ్రీ చరణిఅద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి 6 వికెట్లు తీసుకొని సంచలనం సృష్టించింది. టీం –బి జట్టులోని ఎన్.ఆర్. శ్రీ చరణి 32.0 ఓవర్ల లో 8 ఓవర్లు మేడిన్ చేసి 79 పరుగులు ఇచ్చి 6 వికెట్లు తీసుకుంది. బౌలింగ్ అద్భుతంగా ప్రదర్శించి 6 వికెట్లు తీసుకోవడం పట్ల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు భరత్ రెడ్డి, ఏ. రెడ్డి ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

6 వికెట్లు తీసుకున్న శ్రీచరణి

# జడ్‌పి చైర్మన్‌గా రామగోవిందరెడ్డి

**- ప్రకటించిన కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**
**- అట్టహాసంగా ప్రమాణ స్వీకారం**

**ప్రజాశక్తి - కడప అర్బన్**

ఉమ్మడి కడప జిల్లా జడ్‌పి చైర్మన్‌గా వైసిపికి చెందిన బ్రహ్మంగారిమఠం జడ్‌పిటిసి సభ్యులు రామగోవిందరెడ్డి ఎన్నికయ్యారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎన్నిక ప్రత్యేక సమావేశం కలెక్టర్ శ్రీధర్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్‌పి సిఇఒ ఓబులమ్మ హాజరయ్యారు. ముందుగా కలెక్టర్ కడప జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పదవికి అభ్యర్థిని ప్రతిపాదించాలని జడ్‌పిటిసి సభ్యులను కోరడంతో పోరుమామిళ్ల జడ్‌పిటిసి సభ్యులు ముత్యాల ప్రసాద్ చెన్నయ్య, వేముల జడ్‌పిటిసి కోకటం వెంకట బయపురెడ్డి బి.మఠం జడ్‌పిటిసి సభ్యులు ముత్యాల రామ గోవిందరెడ్డి పేరును ప్రతిపాదించి, ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. తరువాత ఏ ఒక్క అభ్యర్థి పేరును కూడా ప్రాదేశిక సభ్యులు ప్రతిపాదించకపోవడం, వైసిపికి చెందిన ప్రాదేశిక సభ్యుల కోరం కూడా సరిపడా ఉండడంతో బి.మఠం మండలానికి చెందిన ముత్యాల రామ గోవిందరెడ్డిని జిల్లా పరిషత్ చైర్మన్‌గా జిల్లా ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం వైఎస్ఆర్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా ముత్యాల రామ గోవింద రెడ్డితో కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు ఉదయం 10 గంటలకు ముత్యాల రామ గోవిందరెడ్డి జడ్‌పి సిఇఒ ఓబులమ్మకు నామినేషన్ పత్రాలు సమర్పించారు.

రామగోవిందరెడ్డికి ఎన్నిక పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీధర్

జడ్‌పి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న రామగోవిందరెడ్డి

ఆయన వెంట కడప ఎంపీ అవినాష్ రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఆర్.వి.రమేష్ యాదవ్, యం .వి.రామ చంద్రారెడ్డి, డి.సి. గోవింద రెడ్డి, ఇతర నాయకులున్నారు. జిల్లాలో మొత్తం 50 మంది జడ్‌పిటిసి సభ్యులుండగా ఇందులో పులివెందుల, ఒంటిమిట్ట స్థానాలు ఖాళీలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం జిల్లా పరిషత్‌లో 48 మంది జడ్‌పిటిసి సభ్యులున్నారు. వారిలో గోపవరం మండల జడ్‌పిటిసి జయరామిరెడ్డి మాత్రమే తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్నికయ్యారు. మిగతా అందరూ వైసిపి నుంచి ఎన్నికైన వారే ఉండడంతో చైర్మన్ ఎన్నిక లాంఛన ప్రాయంగా ముగిసింది. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, జిల్లా పరిషత్ కో – ఆప్షన్స్ సభ్యులు, జడ్‌పిటిసి సభ్యులు పాల్గొన్నారు.

### కోదండరాముడి

# బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

**టిటిడి అదనపు ఇఒ సి.హెచ్.వెంకయ్యచౌదరి**

**ప్రజాశక్తి-ఒంటిమిట్ట**

శ్రీకోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయని టిటిడి అదనపు ఇఒ సి. హెచ్.వెంకయ్య చౌదరి వెల్లడించారు. ప్రస్తుతం ఒంటిమిట్టలో జరుగుతున్న పనులను టిటిడి జెఇఒ వీరబ్రహ్మంతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 5 నుండి 15 వరకు నిర్వహించబోయే శ్రీకోదండరామస్వామి వారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు 5న అంకురార్పణ ఉంటుందని తెలిపారు. 6న శ్రీరామనవమి 6వ 11న శ్రీసీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తారని చెప్పారు. భక్తుల రద్దీ, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. టిటిడిలోని వివిధ విభాగాల అధికారులు ప్రణాళిక బద్ధంగా పనులు చేస్తున్నారని వివరించారు. 2015 నుంచి ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల కల్యాణం ప్రభుత్వ పండుగగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తోందని, ఏప్రిల్ 11న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరుపున శ్రీసీతారాముల వారికి పట్టువస్త్రాలను సమర్పిస్తారన్నారు. కల్యాణ వేదిక వద్ద భక్తుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలోను, ఆలయ పరిసర ప్రాంతాలలో మరింతగా ఆకట్టుకునేలా పుష్పాలంకరణ, విద్యుత్ అలంకరణలు, భక్తులు వీక్షించేలా ఎల్ఇడి స్క్రీన్‌లను, అన్నప్రసాదాల పంపిణీ ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. భక్తులకు స్వామివారి తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, తాగునీరు, మజ్జిగ అందించేందుకు వీలుగా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కల్యాణోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలియజేశారు. అంతకుముందు అదనపు ఇఒకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. తర్వాత ముఖ్యమంత్రి వచ్చే మార్గాలను, ఆలయ పరిసరాలు, కల్యాణవేదిక, క్యూలైన్లు, భక్తులకు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో సిఇ సత్యనారాయణ, ఎస్ఇ (ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, ట్రాన్స్ ఫోర్ట్ జిఎం శేషా రెడ్డి, విజిఒలు రామ్‌కుమార్, సదాలక్ష్మి, అన్నప్రసాద విభాగం ప్రత్యేకాధికారి జి.వి.ఎల్.ఎన్. శాస్త్రి, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న అదనపు ఇఒ సి.హెచ్.వెంకయ్య చౌదరి

# కాలనీల్లోని సమస్యలు పరిష్కరించండి

**ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం నాయకుల డిమాండ్**

స్థానికులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

**ప్రజాశక్తి - బద్వేలు**

సిపిఎం బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా 3వరోజు ఐలమ్మ, జ్యోతిబస్ కాలనీల్లో నిర్వహించారు. సిపిఎం దృష్టికి కాలనీల ప్రజలు అనేక సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కె. శ్రీను మాట్లాడుతూ ఐలమ్మ, జ్యోతిబస్ కాలనీలు ఏర్పడి సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఇక్కడ నివసిస్తున్న వారికి డోర్ నెంబర్లు వేసి ఇంటి పన్ను విధించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. స్థిరంగా నివాసం ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టాలు అందించకపోవడం శోచనీయమని వాపోయారు. బ్రహ్మ సాగర్ పైపులైన్ ఏర్పాటు చేసి మంచినీరు కూడా ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. కొండతిప్పలపై గతుకుల దారులు ఉండడం చేత నిత్యం ప్రజలు ప్రమాదాల బారిన పడి ఆస్పత్రులపాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిమెంటు రోడ్లు వేయడంలో మున్సిపల్ అధికారులు పాలకవర్గం మీనమేశాలు లెక్కిస్తున్నారని పేర్కొన్నారు. కనీసం రాత్రులలో కూడా వీధి దీపాలు కూడా వెలగక నిత్యం విష సర్పాల మధ్యన సహజీవనం చేస్తున్నారని, ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయ నాయకులు కాలనీలలో పర్యటించి హామీలు ఇచ్చి ఓట్లు దండుకుంటున్నారే తప్ప సదరు కాలనీలను అభివృద్ధి వైపు నడిపించకుండా విస్మరిస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలకవర్గం ఐలమ్మ, జ్యోతిబస్ కాలనీలలో పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని, చెప్పలి సుబ్బరాయుడు, గంప అనంతమ్మ, పసుపుల మోక్షమ్మ, సగిలి రాయప్ప, శాఖ కార్యదర్శి కొండయ్య, మూరా ప్రసాద్, షేక్ మస్తాన్ బీ, బాలమ్మ, రత్నమ్మ ,శ్రీను సబ్బలక్షుమ్మ, రత్నమ్మ , నాయకులు గంప సుబ్బరాయుడు, బాబయ్య పాల్గొన్నారు.

## ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

**ప్రజాశక్తి - కడప అర్బన్**

ప్రభుత్వ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులకు విరమణ వయస్సు 62, గ్రాట్యుటీ వర్తించవు అనే ప్రభుత్వ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర్, కోశాధికారి గోపి డిమాండ్ చేశారు. గురువారం మీడియాతో మాట్లాడారు. ఆప్కాస్‌లో ఉన్న మున్సిపల్ కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు కాదని ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచడం సాధ్యం కాదని, గ్రాట్యుటీ వర్తించదంటూ మునిసిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ బుధవారం సర్కులర్ జారీ చేసిందని తెలిపారు. ఆప్కాస్ అనే సంస్థ ప్రభుత్వ అధికారుల ఆధీనంలో నడుస్తూ ఉందని చెప్పారు. అవుట్ సోర్సింగ్ ఏజన్సీల కోసం ఏర్పాటు చేసినట్లు సాంకేతిక కారణాలను సాకుగా చూపి చట్టబద్ధంగా అమలు కావాల్సిన గ్రాట్యుటీ పథకం నిరాకరించడం ప్రభుత్వ నిరంకుశ చర్యలకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన ఒప్పందం మేరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో కూడిన విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

## రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ఫెలోగా డాక్టర్ బుసిరెడ్డి

**ప్రజాశక్తి - కడప**

కడప ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), భౌతిక శాస్త్ర విభాగం లోని మెటీరియల్ ఫిజిస్ట్, ప్రొఫెసర్ బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ఫెలోగా ఎంపిక య్యారు. ఆయన 75 కి పైగా ప్రచురణలను పండిత పత్రికలలో రచించారు. వాటిలో ఎల్సెవి యర్, విలే, స్ప్రింగర్, టేలర్ అండ్ ఫ్రాన్సిస్ జర్నల్స్ ఉన్నాయి, వెబ్ ఆఫ్ సైన్స్, వివిధ శాస్త్రాలలో ప్రచురితమైన జర్నల్ కథనాలను కవర్ చేసే ఆన్‌లైన్ సూచిక. ఆయనకు రెండు యు.కె. పేటెంట్లు కూడా ఉన్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీలో ఫెలోగా చేరడం తన చాలా గౌరవంగా ఉందన్నారు. అన్నారు. తనకు మద్దతు ఇచ్చిన విద్యార్థులు, సహకారులు, మార్గదర్శకుల కృషి, అంకితభావానికి నిదర్శనం అని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ రవీంద్రనాథ్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రమేష్, ఐక్యూఎసి కో–ఆర్డినేటర్ డాక్టర్ బి. రామచంద్ర, అకడమిక్ కో– ఆర్డినేటర్ డాక్టర్ వెంకట సుబ్బయ్య, బోధన, బోధనేతర సిబ్బంది డాక్టర్ బుసిరెడ్డి సుధాకర్ రెడ్డిని అభినందించారు.

## మలబార్ సేవలు అభినందనీయం

**ప్రజాశక్తి - కడప అర్బన్**

మలబార్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. గురు వారం కడప షోరూం వారు 62 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందజేశారు. ముఖ్య అతిథిగా కడప నియోజకవర్గ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలకు స్కాలర్‌షిప్స్ అందివ్వడం హర్షణీ యమన్నారు. బాలికల విద్యకు మద్దతు ఇవ్వడంలో మలబార్ గ్రూప్ నిబద్ధతను ప్రశంసించారు. రిజినల్ జాయింట్ డైరెక్టర్ రవికుమార్, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ షంషుద్దీన్, డిస్ట్రిక్ట్ వొకేషనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకట సుబ్బయ్య, కడప ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సూర్యరావు, 35వ డివిజన్ టిడిపి ఇన్‌ఛార్జి లయన్ పఠాన్ మన్సూర్ అలీఖాన్, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కడప షోరూమ్ హెడ్ లెసన్ సత్యన్, మలబార్ మేనేజ్‌మెంట్ టీమ్ సభ్యులు, కస్టమర్లు, శ్రేయోభిలాషులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేస్తున్న ఎమ్మెల్యే

## 'చైతన్య కెమికల్స్'ను సందర్శించిన ఇంజినీరింగ్ విద్యార్థులు

**ప్రజాశక్తి - కడప అర్బన్ :** నగరంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్న చైతన్య కెమికల్స్ పరిశ్రమను కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం ఇసిఇ చదువుతున్న విద్యార్థులు గురువారం సందర్శించారు. పరిశ్రమ రసాయన తయారీ, కార్పొరేట్ సంస్థల గురించి తెలుసుకున్నారు. నాణ్యత, నిర్ధారణ, కార్యకలాపాలు, అంతర్జాతీయ ధ్రువీకరణలను వెల్లడించారు. పరిశ్రమ సందర్శన విద్యార్థులకు అకాడమిక్ విద్య, పారిశ్రామిక వాస్తవాల మధ్య అనుసంధానం కల్పించే వ్యాపారిక అనుభవాన్ని అందించారు.

## నేడు అర్జున్ ఆసుపత్రిలో ఉచిత ఫైబ్రో స్కానింగ్

**ప్రజాశక్తి - కడప అర్బన్ :** నగరంలోని కో– పరేటివ్ కాలనీలో ఉన్న అర్జున్ ఆసుపత్రిలో ఈనెల 28న ఉచిత ఫైబ్రో స్కానింగ్ నిర్వహిస్తున్నారు. చెన్నై అపోలో ఆసుపత్రి నుంచి అనుభవజ్ఞులైన వైద్యులు సీనియర్ లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ హెపటో బిలియరి డాక్టర్ యు.వి.యు వంశీధర్ రెడ్డి వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రతి నాలుగవ శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు పరీక్షలు చేస్తారు. ఆల్కహాలిక్ లివర్ సమస్యలు, కామెర్లు, లివర్ సిరోసెస్, హెపటైటిస్ బి,సి, లివర్ సంబంధిత వ్యాధులు, ఇతర సమస్యలపై వైద్య సేవలు అందించనున్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి.

## విజ్ఞాన ప్రదర్శనలో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి - కడప అర్బన్**

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ ప్రయోగాల వినూత్న పోటీల్లో కడప, రామాంజనేయపురంలోని ఆక్స్ ఫర్డ్ పాఠశాల విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లా స్థాయి విజేతలుగా నిలిచారు. గురువారం నిర్వహించిన కార్యక్ర మంలో విద్యార్థులను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు రాజశేఖర్ రాహుల్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు కో–కరిక్యులర్ యాక్టివిటీస్ చాలా అవసర మన్నారు. వీటివల్ల విద్యార్థులకు చాలా వ్యక్తులతో పరిచయాలు, స్నేహాలు పెంచుకునే అవకాశం కలుగుతుందని, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, వాళ్లలోని నైపుణ్యాలు మెరుగుపడతాయని ,వాళ్ళ సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తారని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ ఆలోచనను కలిగి ఉండాలని తెలిపారు. తద్వారా సమాజాభివృద్ధిలో పాల్గొని మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లోకాస్ట్ – నో కాస్ట్ పద్ధతిలో చిన్న చిన్న ప్రయోగాలు చేయడం చిన్నప్పటి నుంచి విద్యార్థులు అలవాటు చేసుకోవాలని పేర్కొన్నారు. గెలిచిన విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక నాయకులు సర్టిఫికెట్స్, మెడల్స్, పుస్తకాలు బహుమతులుగా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మెషక్ బాబు, ప్రిన్సిపల్ మంజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో జెవివి నాయకులు

## పోషకాహార లోపాలను గుర్తించాలి

**ప్రజాశక్తి-చెన్నూరు :** బాలికలలో ఉన్న పోషకాహార లోపాలను గుర్తించి సరైన పోషకాహారాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి సునంద అన్నారు. గురువారం చెన్నూరు సరస్వతి నగరంలోని అంగన్వాడీ కేంద్రంలో కిషోర బాలిక వికాసం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కిషోర బాలికలకు బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, ఇతర నేరాల గురించి తెలియజేశారు. అనంతరం శక్తి యాప్‌ను ప్రతి మహిళా తన మొబైల్లో డౌన్‌లోడ్ చేసుకొని ఆపద సమయంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీదేవి, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## ప్రవీణ్ పగడాలకు సంతాపం

**ప్రజాశక్తి - కడప :** అనుమానస్పదంగా మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాలకు కృపా కాలనీ పాస్టర్ పి. మహేష్ అధ్యక్షతన వినాయక నగర్ సమీపంలో ఉన్న చర్చిలో గురువారం సంతాప సభ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో క్రైస్తవ ప్రముఖ సేవకులు హాజరై కొవ్వొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో తిరుపతికి చెందిన టిఎన్‌బిఇ డైరెక్టర్ కె.కె సుధీర్, కో–ఆర్డినేటర్ సుభాష్ చంద్ర బోస్, ప్రముఖ సేవకులు పి.రవితేజ, ఎ. ఆనంద్, టి.ప్రకాష్, వి.కిరణ్, టి.రాజేష్, కే.దేవకుమార్, పి.దానియేలు, జే.అబ్రహం, యం.జ్ఞానేంద్ర పాల్గొన్నారు.

## అవినాష్‌ను ఇరికించడమే చంద్రబాబు లక్ష్యం

**ప్రజాశక్తి - కడప**

వై.ఎస్. వివేకానందరెడ్డి హత్యకేసులో కడప ఎంపీ వై.ఎస్ అవినాష్‌రెడ్డిని ఏదోఒకలా ఇరిగించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని వైసిపి అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి విమర్శించారు. వైయస్ఆర్ కడప జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హత్య కేసులో వైయస్ జగన్‌ను రాజకీయంగా ఇబ్బంది పెట్టాలని ఎల్లో మీడియా ద్వారా చంద్రబాబు నిత్యం విషం చిమ్మే తప్పుడు వార్తలను రాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివేకాను హత్య చేసిన నిందితులు దస్తగిరి, సునీల్ చంద్రబాబు చేతుల్లో కీలుబొమ్మలుగా మారిపోయారని పేర్కొన్నారు. వై.ఎస్. అవినాష్‌రెడ్డి నిందితుడని న్యాయస్థానం తీర్పు చెబితే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని అన్నారు. జగన్‌ను ఎవరైనా అభిమానిస్తే వారిని ఏదో విధంగా వేధించడమే చంద్రబాబు లక్ష్యమని చెప్పారు. వివేకా హత్య కేసును అడ్డం పెట్టుకుని తెరవెనుక ఉండి చంద్రబాబు ఆడించే ఆటలో సునీత పావుగా మారిపోయారు అన్నారు. ఆమె ద్వారా దస్తగిరి, సునీల్ కుమార్ కూడా చంద్రబాబు చెప్పిందల్లా చేస్తున్నారు.

## పిఆర్‌సి కమిటీ ఏర్పాటు చేయాలి

**ప్రజాశక్తి కడప అర్బన్ :** 12వ పిఆర్‌సి అమలు ఇప్పటికే 21 నెలలు ఆలస్యమైందని, వెంటనే కమిటీని నియమించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వెంటనే మధ్యంతర భృతి(ఐ.ఆర్) 30శాతం ప్రకటించాలని ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లు రఘునాధరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఫ్యాప్టో కడప జిల్లా కార్యవర్గ సమావేశం చైర్మన్ మాదన విజయ్‌కుమార్ అధ్యక్షతన ఎస్‌టియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు పిఆర్‌సిని చాలా కాలంగా కోరుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని పేర్కొన్నారు. వాటి సాధన కోసం రాష్ట్ర ఫ్యాప్టో ఏప్రిల్ 2న అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించనున్నామని చెప్పారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు రూ.30 వేల కోట్లు ఉండగా ఇటీవల రెండు విడతలుగా రూ.7,300 కోట్లు చెల్లించారని చెప్పారు. ఇంకనూ 11వ పిఆర్‌సి, డిఎ, సరెండర్ లీవ్, సిపిఎస్ సిపిఎస్ ఉద్యోగుల బకాయిలతో కలిపి దాదాపు రూ.23 వేల కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. 2024 జనవరి నుంచి ఇప్పటివరకు మూడు విడతల డిఏలు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే ఒక్క డిఎ అయినా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కనీసం 2004, సెప్టెంబరు 1 ముందు నియామక ప్రక్రియ ప్రారంభం అయిన వారిని పాత పెన్షన్ విధానంలోకి తీసుకోవచ్చని కేంద్రప్రభుత్వం ఇచ్చిన మెమో.57 ను సైతం అమలు చేయని పరిస్థితి నెలకొందన్నారు. ఏకీకృత సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించాలన్నారు. ధర్నా చేసిన తరువాత సమస్యలు పరిష్కారం కాకపోతే రాష్ట్ర స్థాయి పోరాట కార్యక్రమం చేపట్టాలని నిర్ణయం చేసినట్లు తెలిపారు.

## అసలు సూత్రధారులను పట్టుకోవాలి : డివైఎఫ్ఐ

**ప్రజాశక్తి - కడప అర్బన్ :** పదవ తరగతి ప్రశ్నాపత్రం లీకులో ప్రత్యేక కమిటీ ద్వారా దర్యాప్తు చేసి అసలైన సూత్రధారులను పట్టుకోవాలని, లీకులకు పాల్పడిన ప్రయివేట్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ డిమాండ్ చేశారు. గురువారం కడప జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నాపత్రం లీకు వ్యవహారంలో 9 మంది నిందితులు అరెస్టు చేసిన ఇంకా అసలైన నిందితులు ఉన్నారని పేర్కొన్నారు. వారిని కూడా ప్రత్యేక కమిటీ వేసి దర్యాప్తు చేపట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని అరెస్టు చేయాలని కోరారు. 9 మందిలో ప్రయివేటు విద్యాసంస్థల నిర్వాహకులు కూడా ఉన్నారని వెంటనే ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రవేట్ విద్యాసంస్థలు తమ వ్యాపార, వాణిజ్యం కోసం ముందు వరుసలో ఉన్నారని ప్రచారం కోసం కోట్ల వ్యాపారం నడుపుతున్నారని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులు నామ మాత్రంగా అడుగులు వేస్తున్నారని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని చెప్పారు. నిజమైన దగాకోరులను కఠినంగా శిక్షించాలని కోరారు.

## మందులతో టిబి దూరం

**ప్రజాశక్తి - కడప అర్బన్ :** టిబి ఉన్నవారు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని డాక్టర్ వినయ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పెండ్లిమర్రి మండలం నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని టిబి ఉన్నవారికి, కుటుంబ సభ్యులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 గంటల తరువాత పాజిటివ్ వస్తే టిబి చికిత్స ప్రారంభిస్తామని తెలిపారు. నెగటివ్ వచ్చిన వారికి 3 హెచ్ పి మూడు నెలలు చికిత్స అందిస్తామని చెప్పారు. టిబి టెస్ట్ డోస్ చేయడం వల్ల వీలైనంత త్వరగా నిర్ధారణ చేసి నివారించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఎస్ రవీంద్రనాథ్, సిహెచ్ఒస్ తౌఫిక్ అలీ, ఫరూక్, ఉదయశ్రీ, ఎఎన్ఎం స్వరూప, ఆశా వర్కర్ శ్రీదేవి పాల్గొన్నారు.

## 'అమ్మ ఒడి'లో అన్నదానం

**ప్రజాశక్తి - కడప అర్బన్ :** నగరంలోని సబ్ జైలు సమీపంలో ఉన్న అమ్మఒడి అనాథ ఆశ్రమ పిల్లలకు గురువారం అన్నదానం చెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు రంగనాయకులు, పుష్పలత కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద పిల్లలకు ఒక రోజు అన్నదానం చేసినట్లు పేర్కొన్నారు. పిల్లలతో కలిసి భోజనం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు నారాయణ రెడ్డి, హెడ్ మాస్టర్ ప్రకాష్, అమ్మ ఒడి నిర్వాహకులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాశక్తి - బద్వేలు :** కురుష్మ రాష్ట్ర అధ్యక్షులు జోగి రామిరెడ్డి ఆధ్వర్యంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరెస్పాండంట్ గొంటు విష్ణు కాంత్ గురువారం కురష్మా యూని యన్‌లో చేరారు. ఈ సదంర్భంగా వారు జోగి రామిరెడ్డిని దుశ్శాలువా, పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లెక్కల జోగి రామిరెడ్డి మాట్లాడుతూ విద్యా సంస్థల సమస్యలను పరిష్కరించడంలో ఎప్పడు ముందు ఉంటానని తెలియజేశారు. కార్యక్రమంలో కురుష్మ బద్వేల్ యూని యన్ ప్రెసిడెంట్ ఎం. శ్రీధర్ కుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కె . సుబ్రహ్మణ్యం, కురుష్మ యూనియన్ కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర టౌన్‌షిప్‌కు మౌలిక వసతులు కల్పిస్తాం

**ప్రజాశక్తి - కడప అర్బన్**

దేవుని కడపలోని శ్రీ వెంకటేశ్వర టౌన్‌షిప్‌కు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మాధవి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం వారు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారు. పి4 పద్ధతి ద్వారా అక్కడ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. తమ వంతు సాయంగా ఒక లక్ష రూపాయలు సహాయాన్ని అందిస్తామని ప్రకటించారు.



సమస్యలు వింటున్న ఎమ్మెల్యే

ఫిత్రా అందజేస్తున్న జమతే ఇస్లామి హింద్ నాయకులు

## పేదలకు ఫిత్రా పంపిణీ

**ప్రజాశక్తి - కడప అర్బన్**

నగరంలోని మస్తాన్‌వలి వీధిలో ఉన్న కార్యాలయంలో జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో పేదలకు ఫిత్రా పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా జమఅతే ఇస్లామి హింద్ నాయకులు ఇందాదుల్లా హుసేని, ఖాదర్ వలీ, వి.ఎస్ రహమతుల్లా, జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ దాన ధర్మాల మాసం అన్నారు. దాదాపు 200 మందికి ఒక్కొకరికి రూ.500 ఫిత్రా పంపిణీ చేశామన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తగదు

**ప్రజాశక్తి-కాశినాయన :** సిపిఎస్ ఉద్యోగులకు డిఎ అరియర్స్ చెల్లింపుపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తగదని ఎస్‌టియు సిపిఎస్ కమిటీ కన్వీనర్ యు. సుబ్రమణ్యం అన్నారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం స్పందించి ఉద్యోగ, ఉపాధ్యాయులకు కొన్ని బకాయిలు చెల్లించడం సంతోషదాయకమని చెప్పారు. గత ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులకు 2019 సంవత్సరంలో బకాయి పడిన డిఎ అరియర్స్ బిల్లు ట్రెజరీలో పాస్ అయినా మొత్తం చెల్లించకపోవడం బాధాకరమన్నారు. 2024లో డిఎ అరియర్స్‌కు షెడ్యూల్ ఇచ్చినా బిల్లులు పెట్టడానికి అవకాశం ఇవ్వకుండా కాలయాపన చేశారన్నారు. వెంటనే ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులకు డిఎ అరియర్స్‌ను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 2న బకాయిలు కోసం ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాల్లో సిపిఎస్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## సిఎస్ఐ చర్చికి కంప్యూటర్ వితరణ

**ప్రజాశక్తి - కడప :** కడప కెనరా బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం రీజినల్ అధికారి కె.మురళీమోహన్ నాయకత్వంలో కడప నగరం కోటిరెడ్డి సర్కిల్ సమీపంలోని సిఎస్ఐ చర్చికి అవసరాల నిమిత్తం కంప్యూటర్, ప్రింట ర్‌ను అందజేశారు. సమాజ సేవ తమ కట్టుబాటును ప్రతిబింబిస్తుంది అని ఈ సందర్భంగా మురళీమోహన్ అన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ డిఎం రమేష్, మెర్సీ, బ్యాంక్ సిబ్బంది, చర్చ్ ఫాదర్, సిబ్బంది పాల్గొన్నారు.

కంప్యూటర్ అందజేస్తున్న బ్యాంక్ ఆర్ఎం

## ఇ-వేస్ట్‌పై కార్మికులకు అవగాహన

**ప్రజాశక్తి - బద్వేలు :** స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కార్మికులకు, శానిటేషన్ సెక్రెటరీలకు ఇ– వేస్ట్ పై అవగాహన సదస్సు ఫడ్స్ సంస్థ డైరెక్టర్ పివి రమణయ్య, సుబ్రహ్మణ్యం ఛారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ విశ్వనాథం ఆధ్వరంలో నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వాకమల్ల రాజగోపాల్‌రెడ్డి సహకారంతో శానటరీ ఇన్‌స్పెక్టర్ జి. రమణ అధ్యక్ష వహించారు. ఇ– వేస్ట్ అంటే సెల్ ఫోన్లు, వాషింగ్ మిషన్లు, కంప్యూటర్లు, టీవీలు, ఎలక్ట్రికల్ పరికారాలు, సిడిలు రిఫ్రిజిరేటర్స్, ఏసీలు, ఎయిర్ కూలర్లు వల్ల పర్యావరణానికి, మానవుడికి చాలా హాని కలిగిస్తున్నాయని వారు పేర్కొన్నారు. ప్లాస్టిక్ కన్నా –వేస్ట్ పగలగొట్టి గాలిలో, భూమిలో పడేయడం వల్ల గాలి, భూమి జల వనరులు కాలుష్యమవుతాయని చెప్పారు. ఫలితంగా పిల్లలకి, పెద్దలకి రకరకాల జబ్బులు కేన్సర్లు, కిడ్నీలు చెడిపోవడం, థైరాయిడ్స్, పిల్లలు వికలాంగులుగా పుట్టటం, జబ్బులు వస్తున్నాయని వారు తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై నిజాలను నిగ్గు తేల్చాలి

**-అలియన్స్ ఫర్ పాస్టర్ డెవలప్‌మెంట్ సంఘం డిమాండ్**

**ప్రజాశక్తి - పులివెందుల టౌన్**

ప్రవీణ్ పగడాల మృతిపై నిజాలు నిగ్గు తేల్చాలని లని అలియన్స్ ఫర్ పాస్టర్ డెవలప్‌మెంట్ సభ్యులు డిమాండ్ చేశారు. స్థానిక చెన్నారెడ్డి కాలనీలోని జెసిఎం చర్చిలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆయన మరణం తమకు చాలా దుఃఖాన్ని కలిగించిందని, వారి ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ప్రవీణ్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించి, వారి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అలియన్స్ ఫర్ పాస్టర్ డెవలప్‌మెంట్ ప్రెసిడెంట్ ఆర్.ప్రశాంత్ మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా ఆయనను చంపారన్నారు. సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా ఒక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి విచారించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ విషయంలో స్పందించడం హర్షణీయమన్నారు. కేసును తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరిగితే ఏ మాత్రం సహించేది లేదన్నారు. న్యాయము జరిగే వరకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బి.ఉదయ్‌కిరణ్, సెక్రెటరీ ఒ.దేవరాజు, ట్రెజరర్ జె.కృపారాజు, జాయింట్ సెక్రెటరీ ఎం.క్రాంతిరాజ్, పాస్టర్ సి.అశోక్, పాస్టర్ కె.డేవిడ్ రాజు పాల్గొన్నారు.

## నేత్రదానం ఇద్దరి అంధులకు చూపునిస్తుంది

**ప్రజాశక్తి - పులివెందుల టౌన్**

నేత్రదానం ఇద్దరి అంధులకు చూపునిస్తుందని స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు పేర్కొన్నారు. స్థానిక చవ్వా సుభాకర్‌రెడ్డి కాలనీలో వైఎస్ సుశీలమ్మ మరణించడంతో ఆమె భర్త వైఎస్ ఆనంద్‌రెడ్డి, కుమారుడు వైఎస్ రాజేష్‌రెడ్డి, కుమార్తెలు సునీత, సాధన మృతురాలి నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు సమాచారమిచ్చారు. టెక్నీషియన్ హరీష్‌తో కలిసి సుశీలమ్మ మృతదేహం నుంచి కార్నియాలను సేకరించి, హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. నేత్రదానానికి 98667 27534, 70932 04537 నంబర్లను సంప్రదించాలని రాజు కోరారు.

## నూతన జడ్‌పి చైర్మన్‌కు శుభాకాంక్షలు

**ప్రజాశక్తి - ఖాజీపేట**

కడప జిల్లా పరిషత్ నూతన చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన రామ గోవిందరెడ్డిని గురువారం కడపలోని ఆయన నివాసంలో ఖాజీపేటకు చెందిన వైసిపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ.. శాలువాతో ఘ నంగా సన్మానించారు. ఎపిఐఐసి రాష్ట్ర మాజీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి, వైసిపి నాయకులు ముమ్మడి బాబురెడ్డి, ఆంజనేయకొట్టాలు సర్పంచ్ పెద్దిరెడ్డి, తవ్వారుపల్లె అమరేశ్వర్‌రెడ్డి, కొత్తపేట గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## పేదలకు చీరలు పంపిణీ

**వేంపల్లె :** స్థానిక వాసవినగర్‌లో పేదలకు చీరలు పంపిణీ చేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని గురువారం అబ్దుల్ రవూఫ్, ఆయేషా బిడ్డాల మిట్టలో ఉన్న పేదల మహిళలకు చీరలు పంపిణీ చేశారు. జకాత్ పేరుతో ఆదాయంలో కొత్త డబ్బును తీసి రంజాన్ నెలలో పేదలను ఆదుకొనేందుకు నిత్యావసర సరుకులతోపాటు దుస్తులు అందజేయనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే తాము సంపాదించిన ఆదాయంలో పేదలకు సరుకులు రూపంలో దానం చేసినట్లు దాత అబ్దుల్ రవూఫ్ చెప్పారు.

## మాజీ ఎమ్మెల్యేకు రాష్ట్ర చైర్మన్ పదవి పట్ల హర్షం

**ఖాజీపేట :** మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డికి వైసిపి క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా ఆ పార్టీ నాయకులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. వైసిపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా జనరల్ సెక్రెటరీ పివి రాఘవరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీమోహన్‌రెడ్డి, మైదుకూరు నియోజకవర్గ వైసిపి రైతు విభాగ అధ్యక్షులు జి.నాగిరెడ్డి, దుంపలగట్టు గ్రామ సర్పంచ్ రెడ్యం రామకృష్ణారెడ్డి, కూనవారిపల్లె సర్పంచ్ భూమన సుబ్బారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని తాము ఆకాంక్షిస్తున్నామని వారు పేర్కొన్నారు.

## ఇంటర్‌లో తెలుగు భాషను ఐచ్ఛికం చేయడం అనుచితం

**ప్రొద్దుటూరు :** ఇంటర్‌లో తెలుగు సబ్జెక్టును ఐచ్ఛికం చేస్తూ ఆదేశాలు జారీ చేయడం ప్రభుత్వ అనుచిత చర్య అని కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, తెలుగు రక్షణ వేదిక అధ్యక్షుడు జింకా సుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గతంలో ద్వితీయ భాషగా చదువుకున్న విద్యార్థులు ఈ ఏడాది నుండి తెలుగుకు దూరం కావడమేనని అన్నారు. సాహిత్యం చదవడం వల్ల విద్యార్థులకు సంస్కారం అలవడంతోపాటు చక్కని విచక్షణ, సమస్యలను ఎదుర్కొనే ధైర్యం అలవడుతుందన్నారు. తెలుగు భాష చదవడం వల్ల మన భాష గొప్పదనం, తీయదనాన్ని తెలుసుకుంటారని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలోనే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చాలా దురదృష్టకరమన్నారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ ప్రభుత్వాలు వారి మాతృభాషలో చదివిన వారికి ఉద్యోగాల్లో ప్రోత్సాహాలు ఇస్తుంటే.. మన విద్యార్థులకు తెలుగును దూరం చేయడం సరి కాదన్నారు.

# క్రైం కార్నర్

## అదుపుతప్పి లారీ బోల్తా : డ్రైవర్ మృతి

**ప్రజాశక్తి - ఖాజీపేట**

మండల పరిధిలోని కడప-కర్నూలు జాతీయ రహదారి యశ్వంత్ వే బ్రిడ్జి సమీపంలో గురువారం తెల్లవారుజామున ఓ లారీ అదుపుతప్పి డివైడర్ పైకి దూసుకెళ్లిన ఘటనలో డ్రైవర్ దూదేకుల మాబుసాహెబ్ (47) తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. నరసరావుపేట నుంచి మదనపల్లెకు పశువుల దానాతో వెళ్తుండగా లారీ యశ్వంత్ వే బ్రిడ్జి వద్ద అదుపుతప్పింది. మృతుడు పొద్దుటూరు పట్టణం శ్రీనివాస్ నగర్‌కు చెందిన వ్యక్తి అని, అతనికి భార్య, ఒక కుమారుడు ఉన్నార న్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## జూదరులు అరెస్టు : నగదు స్వాధీనం

**ప్రజాశక్తి - ముద్దనూరు**

చిన్నదుద్యాల సమీపంలో గురువారం కంపచెట్లలో జూదం ఆడుతున్న ఆరుమందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు. వారి వద్దనుండి రూ.4,740 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## వైసిపి నాయకుడిపై దాడి

**ప్రజాశక్తి - పులివెందుల టౌన్**

వైసిపి నాయకుడు ప్రతాప్‌రెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలో నివసిస్తున్న ప్రతాప్‌రెడ్డి ఇంటిలో ఉండగా గుర్తు తెలియని ఒక వ్యక్తి ఇంటిలోకి వచ్చి ప్రతాప్‌రెడ్డి బనియన్ పట్టుకొని బిటెక్ రవిపై పోస్టింగులు పెడతావా అంటూ బయటకు ఈడుచుకెళ్లగా.. ఇంటి బయట అప్పటికే దాదాపు 30 మంది బైక్‌లపై వచ్చి ఉన్నారు. వారంతా కలిసి కొట్టారని ప్రతాప్‌రెడ్డి భార్య వచ్చి మందలించడంతో వెళ్లిపోయారు. రెండు బైక్ నెంబర్‌లను గుర్తించి పోలీస్‌లకు ప్రతాప్‌రెడ్డి ఫిర్యాదు ఇచ్చారు. ఆ మేరకు పులివెందుల అర్బన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**దాడిని ఎంపీ దృష్టికి తీసుకెళ్లిన ప్రతాప్‌రెడ్డి**

తనపై దాడి చేసిన సంఘటన గురించి ప్రతాప్‌రెడ్డి ఎంపీ వైఎస్‌అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంపీ సంఘటన గురించి ఆరా తీశారు. ఇలాంటి దాడులకు భయపడవద్దని, దాడి చేసిన వారిని గుర్తించేలా పోలీస్‌లపై ఒత్తిడి తెచ్చి, న్యాయం జరిగేలా చేస్తానని పేర్కొన్నారు.

# దిగుబడి ఆశాజనకం.. ధరలు అంతంత మాత్రం..!

పసుపు పనుల్లో కూలీలు, రైతు

**ప్రజాశక్తి - చాపాడు**

రైతు పచ్చ బంగారంగా పేరొందిన పసుపు పంట నూర్పిడి పనులు మొదలయ్యాయి. ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు, తెగుళ్ల బెడద లేకపోవడంతో దిగుబడి పెరిగిందని రైతులు పేర్కొంటున్నారు. ధరలు మాత్రం గతంలో కంటే తగ్గాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 4,170 ఎకరాల్లో రైతులు పసుపుసాగు చేశారు. ప్రస్తుతం ఎడ్లచే, కూలీల ద్వారా దుక్కులు సాగిస్తున్నారు. మైదుకూరు, కేశలింగాయపల్లె, భూమాయపల్లె, చాపాడు, సీతారామపురం, చిన్న గురువలూరు, పెద్ద గురువలూరు గ్రామాల పరిధిలో పసుపు రైతులు పనులు ప్రారంభించారు. ఎకరాకు 40 పుట్ల వరకు దిగుబడి వస్తుందని రైతుల్లో ఆశలు నెలకొన్నాయి. ఈఏడాది తెగుళ్ల బెడద లేదని, సాగు ఖర్చులు పెరిగాయని రైతులు పేర్కొంటున్నారు. ఎకరా సాగుకు రూ.1.30 లక్షల వరకు ఖర్చులు అయ్యాయని రైతులు పేర్కొంటున్నారు. ఏడాది పంట కావడంతో కొనుగోలు దగ్గర నుండి సాగు, కూలీలు, ఎరువులు, మందులు కలిపి అధికంగా ఖర్చులు ఉన్నాయని వివరించారు. గత ఏడాది పుట్టి ధర రూ.10వేలకు పైగా పలకడంతో ఈ ఏడాది సాగు పెరిగింది.

కెసి కెనాల్ నీటి ఆధారంగా సాగు తగ్గింది. బోరు బావులు, కుందూ నది నీటి ఆధారంగా పసుపు సాగు పెరిగింది. మైదుకూరు, దువ్వూరు మండలాల్లో రైతులు మరింత కాస్త ఆలస్యంగా దుక్కిళ్లు చేసే అవకాశాలు ఉన్నాయి. మైదుకూరు మండలంలో విత్తనం కోసం ఏప్రిల్, మే నెలల్లో దుక్కులు చేపడతామని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం రైతులు దున్నిన పచ్చి పసుపు పుట్టి రూ.4,500 వరకు మాత్రమే పలుకుతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది పసుపు ధరలు గతంలో కంటే మందకొడిగా ఉన్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. పసుపు క్వింటా రూ.10వేలకు పైగా పలికితేనే గిట్టుబాటు ధర ఉంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

పసుపు దిగుబడి

# రాహుల్‌ను మాట్లాడనివ్వకపోవడం అప్రజాస్వామికం

కాంగ్రెస్ నేతలతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న తులసిరెడ్డి

**వేంపల్లె :** పార్లమెంటులో ప్రతిపక్ష, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి స్పీకర్ మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం అన్యాయం, అప్రజాస్వామికమని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజులుగా లోక్‌సభలో రాహుల్ గాంధీ మాట్లాడేందుకు స్పీకర్ అవకాశం ఇవ్వకపోవడంతోపాటు బుధవారం రాహుల్ గాంధీ లోక్‌సభ స్పీకర్ సభను వాయిదా వేసి వెళ్లి పోయినందుకు నిరసనగా గురువారం కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. నల్ల రిబ్బన్లు ధరించి బిజెపి ప్రభుత్వంపై నినాదాలు చేశారు. నిరసనలో నియోజకవర్గం కాంగ్రెస్ సమన్వయకర్త ధృవకుమార్‌రెడ్డి, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, వేంపల్లె, పులివెందుల, వేముల, చక్రా యపేట, పెండ్లిమర్రి మండల శాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ, అనిల్ కుమార్ రెడ్డి, వెంకటేష్, రామాంజనే యరెడ్డి, మహబూబ్ బాషా మాష్, ఉత్తన్న, బద్రి, సాయి, రవి, నాగరాజు, చందు, అనిల్, రమణ, వినయ్, వేమారాజా, వేమయ్య, మదార్ పాల్గొన్నారు.

# జమ్మలమడుగు మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం

**ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్**

జమ్మలమడుగు మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యమని ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి అన్నారు. స్థానిక పాతబస్టాండ్‌లో సిఎస్ఐ రాయల సీమ డయాసిస్ వారి దుకాణాలను గురువారం ఎమ్మెల్యే ఆది, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం కోసం అన్నిరకాలా కార్యక్రమాలు చేపడు తున్నామన్నారు. నూతన నిర్మాణాలు చేపట్టి పట్టణం అభివృద్ధి చేస్తున్నామన్నారు. పాత బస్టాండ్‌లో పూల అంగళ్లు ఉండడం వలన చాలా ఇరుకుగా ఉరదన్నారు. రాయలసీమ డయాలసిస్ వారితో మాట్లాడి ఉన్న వాటిని తొలగించి వాటిని వెనకకు జరిపి దాదాపు రూ.18 లక్షల వ్యయం వెచ్చించి దుకాణాల సముదాయాన్ని నిర్మించామన్నారు. రాయలసీమ డయాలసిస్ వారు సహకరించినందుకు అభినందనలు తెలిపారు. మార్కెట్ రూట్‌లో ప్రజలకు ట్రాఫిక్ సమస్య లేకుండా చేశామన్నారు. భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి ప్రభు త్వంలో అన్ని వర్గాల ప్రజలకు కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, అర్బన్ సిఐ లింగప్ప, సిఎస్ఐ రాయలసీమ డయాసిస్ దుకాణ సము దాయాల ఇన్‌ఛార్జి వైకె కిరణ్, ఎన్‌డిఎ కూటమి నాయకులు గోనా పురుషోత్తంరెడ్డి, జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రీ, నాయకులు, పూల దుకాణాల యజమానులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

**మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి**

మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా ఉచిత కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని

దుకాణాల సముదాయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆది, భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో గురువారం బీసీ కార్పొరేషన్, ఇడబ్ల్యూఎస్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మహిళలను లక్షాధికారులుగా చేయాలనే ఉద్దేశంతోనే వారిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళలు మగవారికి ఏమాత్రం తక్కువ కాదని, అన్ని రంగాల్లో మహిళలు కూడా తమ ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ఎంపీడీవో సయ్యద్ ఉన్నిసా, కూటమి నాయకులు గోనా పురుషోత్తంరెడ్డి, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

## 1నుంచి ఉచిత కోచింగ్

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు**

పాలిసెట్-2025 ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు జెవివి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తవ్వా సురేష్, జిల్లా గౌరవ సలహాదారు వై.గోపీనాథ్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి సునీత తెలిపారు. స్థానిక జెవివి కార్యాలయంలో గురువారం వారు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు ఉచిత పాలిసెట్ కోచింగ్‌ను నందిని క్లాత్ మార్కెట్‌లోని జెవివి కార్యాలయంలో ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందన్నారు. కోచింగ్ తీసుకోదలచిన వారు 97053 33305కు ఫోన్ చేసి రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు. పాలిసెట్-2025 పరీక్ష ఏప్రిల్ 30న రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందన్నారు. ఏప్రిల్ 15 వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఉందన్నారు. కార్యక్రమంలో జెవివి జిల్లా నాయకులు నంగా రాజేష్, బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటకృష్ణ యాదవ్, టి.పుల్లయ్య, వైవి బ్రహ్మయ్య, విద్యార్థులు రాకేష్, శివమ్మ, గాయత్రి, ఆయేషా పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న ఉస్సేనమ్మ కుటుంబ సభ్యులు

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**ప్రజాశక్తి - లింగాల**

పులివెందులకు చెందిన కోడిదెల ఉస్సేనమ్మ రెండవ వర్ధంతి సందర్భంగా గురువారం మండల పరిధిలోని ఇప్పట్ల సమీపంలో ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఉస్సేనమ్మ కుటుంబ సభ్యులు వారి కుమారుడు రిటైర్డ్ తహశీల్దార్ కోడిదెల కుల్లాయప్ప, కోడలు మాబున్ని, మనవడు రాజా, అల్లుడు బాబాసాహెబ్, కూతురు కుల్లయమ్మ, ఫిజియోథెరపీ వైద్యులు వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయుడు వెంకట నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## పేద మహిళల ఆర్థిక అవసరాలు గుర్తించాలి

**ప్రజాశక్తి - ముద్దనూరు**

డ్వాక్రా సంఘాల పేద మహిళా సభ్యుల జీవనోపాదుల కోసం అవసరమయ్యే ఆర్థిక అవసరాలను గుర్తించాలని విజయవాడ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు (సెర్ప్) ఎగ్జిక్యూటివ్ వెంకటేశ్వరరావు సిబ్బందికి సూచించారు. స్థానిక మహిళా మండలి సమాఖ్య కార్యాలయంలో గురువారం వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో మండలంలోని విఓఏ, ఆని మేటర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల మహిళల ఆర్థిక జీవనోపాదులకు అవసరమైన రుణాలను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. మొబైల్ యాప్ ద్వారా మహిళా సంఘాల సభ్యుల అవసరాలను గుర్తించి నమోదు చేసే విధానం వివరించారు. డ్వాక్రా గ్రూపులో ఉన్న మహిళలందరికీ పొదుపు, స్త్రీ నిధి, బ్యాంకు ద్వారా వివిధ రకాల రుణాలు మంజూరు చేయ నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు ఐబి మేనేజర్ నీలకంఠారెడ్డి, డిపిఎం ఫైనాన్స్ లావణ్య, వెలుగు ఎపిఎం ఇబ్రహీం, సుబ్బయ్య, సిసిలు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికల్లో విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి - వేంపల్లె**

మండలంలోని ఆర్జీయూకేటీ పరిధిలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్‌ఐటి క్యాంపస్‌లో చదువుతున్న 9 మంది విద్యార్థులు ప్లేస్‌మెంట్ ఇంటర్వ్యూల్లో ఎంపి కైనట్లు ఆర్కేవ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా తెలిపారు. ఎంపికైన విద్యా ర్థులను గురువారం ఆయన అభినందించారు. హైదరాబాద్‌కు చెందిన పోసిడెక్స్ కంపెనీ ఆర్కేవ్యాలీ క్యాంపస్‌లో ప్లేస్‌మెంట్ ఇంటర్వ్యూలు నిర్వ హించినట్లు తెలి పారు. సిఎస్ఈ ఇంజినీరింగ్-4 చదువుతున్న 9 మంది విద్యా ర్థులు ఎంపి కయ్యారు. వీరికి ఏడాదికి రూ.6 లక్షల ప్యాకేజీ ఇవ్వడం సంతోషంగా ఉంద న్నారు. విద్యార్థులను పరిపాలన అధికారి డాక్టర్ పెనుగొండ రవికుమార్, ప్లేస్ మెంట్ కో-ఆర్డినేటర్ వినోద్, ప్లేస్‌మెంట్ అధికారి సుందర్ అభినందించారు.

**మహారాజశ్రీ ప్రొద్దుటూరు 2వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో**

**O.S.No. 56/2018**

మారెడ్డి విజయలక్ష్మి, W/o ఎమ్.ప్రతాప్‌రెడ్డి, 55 సం॥లు, హిందు, డోర్‌నెం.2/23, భవణారుషీవీధి, మోరగుడి గ్రామం, జమ్మలమడుగు మండలం, కడప జిల్లా.

...వాది

Vs

**D2.** బి.నాగులయ్య, S/o రామాంజనేయులు, 59 సం॥లు, హిందూ, తొండూరు గ్రామం మరియు మండలం, కడప జిల్లా. సెల్: 8639439393.

...2వ ప్రతివాది/డి2.

**2వ ప్రతివాదికి దావా సమను**

ఈ నెంబరు దావాలో వాది మీ పైన విక్రయ దస్తావేజు 23.03.2015వ తేదీ గల రిజిష్టరు దస్తావేజు గురించి పై దావా దాఖలు చేసియున్నారు. అట్టి దావాలో నీవు 4.4.2025వ తేదీన ఉదయం 10.30 నిమి షములకు పై కోర్టులో స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరు కావలెను. అట్లు హాజరు కానిచో పరోక్షముగా తీర్మా నించబడును.

**వాయిదా :4.4.2025**

//కోర్టు వారి ఉత్తర్వు మేరకు//

**C. SYAMA SUNDARA REDDY, B.A., B.L.,**
**Advocate,**
**PRODDATUR. Cell: 9490403005.**

**మహారాజరాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, కడప**

**ఓ.యస్.నెం.1073/2024**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మోచంపేట బ్రాంచ్, రెప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ పి.యస్.వి.యస్.మనిహార్ వీరమల్లు తండ్రి వి.యస్.వి.సత్యనారాయణ, ఇండియన్, హిందూ, వయస్సు 33 సంవత్సరములు, కడప టౌన్, వై.యస్.ఆర్. జిల్లా.

...వాది

వర్సెస్

1. జగదండి మల్లికార్జున రావు తండ్రి జె. తిరుపాలయ్య, ఇండియన్, హిందూ, వయస్సు 41 సంవత్సరములు, రెసిడెంట్ ఆఫ్ హౌస్ డోర్ నెం.6-32, సీనప్పబావి వీధి, పోరుమామిళ్ళ, వై.యస్.ఆర్.జిల్లా.

...ప్రతివాదులు

**ప్రతివాదికి సమన్లు**

వాది అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మోచంపేట బ్రాంచ్, కడప టౌన్ వారు పై రాజశ్రీ వారి కోర్టులో మీరు ప్రతివాదిగా లోన్ బాకీ వసూలు నిమిత్తమై దాఖలు చేసిన దావా ఓ.యస్.నెం.1073/2024 నందు మీ హాజరు నిమిత్తమై 28.04.2025వ తేదీన వాయిదా కలదు. కనుక మీరు స్వయంగా కాని వకీలు ద్వారా కాని పై రాజశ్రీ గారి కోర్టులో 28.04.2025వ తేదీన ఉదయం గ॥10.30 ని॥కు హాజరై మీ అభ్యంతరములు తత్ సంబంధిత దస్తావేజులతో లిఖిత పూర్వకంగా తెలియజేయవలయును. లేనంతట పై కేసు మీ పరోక్షములో తీర్మాణించబడునని తెలియజేయడమైనది.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

**టి.వి.యస్.యస్. మూర్తి,**
**అడ్వకేట్ మరియు నోటరి, కడప-3.**

## రసవత్తరంగా మండల ఉపాధ్యక్ష పదవి ఎన్నిక

**- వైస్ ఎంపిపిగా ముమ్మడి స్వప్న**

**ప్రజాశక్తి - ఖాజీపేట**

ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన ముమ్మడి స్వప్న

ఖాజీపేట ఎంపిడిఒ కార్యాలయంలోని సభా భవనంలో మండల పరిషత్ ఉపాధ్యక్ష ఎన్నిక గురువారం రసవత్తరంగా, ఉత్కంఠ భరితంగా సాగింది. వైసిపికి చెందిన వారే రెండు వర్గాలుగా ఏర్పడ్డారు. రావులపల్లె ఎంపి టిసి కనపర్తి సుబ్బారెడ్డి, భూమాయపల్లి ఎంపిటిసి సభ్యురాలు ముమ్మడి స్వప్న మధ్య ఉపాధ్యక్ష ఎన్నిక జరిగింది. ముమ్మడి స్వప్నకు అత్యధిక మంది ఎంపి టిసిలు సభ్యులు మద్దతిచ్చారు. టిడిపి చెందిన ఇద్దరు ఎంపిటిసి సభ్యులు మాత్రం ఎవరికి మద్దతు ప్రకటించలేదు. కనపర్తి సుబ్బారెడ్డికి కేవలం ముగ్గురు మాత్రమే మద్దతు ఇచ్చారు. ఎపిఐఐసి రాష్ట్ర మాజీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగా ధర్‌రెడ్డి ముమ్మడి స్వప్న ఉపాధ్యక్ష పదవికి పరోక్షంగా సహకరించినట్లు తెలు స్తోంది. ఈ సందర్భంగా ముమ్మడి స్వప్న మాట్లాడుతూ.. మండల పరిషత్ అభి వృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ప్రజ లకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపు తానన్నారు. పలువురు ఎంపిటిసి సభ్యులు ముమ్మడి స్వప్నను అభినందిస్తూ సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటరమణ పాల్గొన్నారు.

### ఒంటిమిట్ట వైస్ ఎంపిపిగా లక్ష్మీదేవి..

**ఒంటిమిట్ట :** మండల వైస్ ఎంపిపిగా లక్ష్మీదేవి ఎన్నికయ్యారు. గతంలో ఉన్న గడ్డం జనార్ధన్‌రెడ్డి చనిపోవడంతో ఆ స్థానం ఖాళీ ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారి గురువారం ఉదయం 9 గంటలకు నామినేషన్ ప్రక్రియ నిర్వహించారు. పెన్నపేరూరు ఎంపిటిసి ఎం నారాయణరెడ్డి నామినేషన్ వేయగా ఆయన్ను టక్కోలు ఎంపిటిసి లక్ష్మీ ప్రసన్న బలపరిచారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న లక్ష్మీదేవి

అయితే ఆ సమయంలో రాసగుడిపల్లి ఎంపిటిసి నల్లగొండ లక్ష్మీదేవి నామినేషన్ వేసేందుకు ముందుకు రావడంతో నామినేషన్ గడువు ముగిసింది అని ఎన్నికల అధికారి చెప్పారు. మిగతా ఎంపిటిసి సభ్యులు ఆందోళన చేయగా ఎన్నికల అధికారి పై అధికారుల అనుమతితో నామినేషన్ గడువును 11 గంటల వరకు పొడిగించారు. తర్వాత లక్ష్మీదేవి నామినేషన్ వేయగా ఆమెను మాధవరం ఎంపిటిసి గీతాదేవి ప్రతిపాదించగా మరొక ఎంపిటిసి పిడుగు రామలక్ష్మమ్మ బలపరిచారు. అయితే ఎలక్షన్ ఆఫీసర్ వారి బలాబలాలను సమీకరించుకొనుటకు 15 నిమిషాలు సమయం ఇచ్చారు. అనంతరం పెన్న పేరూరు ఎంపిటిసి ఎం నారాయణరెడ్డి తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. తర్వాత ఎలక్షన్ ఆఫీసర్ అన్ని పరిశీలించి నల్లగొండ లక్ష్మి దేవి నామినేషన్ ఒకటే ఉండటంతో ఆమెను ఏకగ్రీవంగా ధ్రువీకరించారు. అనంతరం ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇదీలా ఉండగా ఎం. నారాయణరెడ్డి, ఉప ఎంపిపిగా ఎన్నికైన లక్ష్మి దేవి ఇద్దరూ వైసిపికి చెందిన వారు. ఎన్నిక అనంతరం ఉప ఎంపిపి లక్ష్మీదేవి, మరో ఎంపిటిసి రామలక్షుమ్మ టిడిపి నాయకులు మేడా విజయశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరినట్లు మీడియా ముఖంగా తెలియజేయడం విశేషం.

### ఉత్కంఠంగా సాగిన ఉప సర్పంచ్ ఎన్నికలు

**సింహాద్రిపురం :** మండలంలోని అంకాలమ్మ గూడూరు ఉప సర్పంచ్ ఎన్నికలు ఉత్కంఠంగా సాగాయి. స్థానిక పాఠశాలలో గురువారం ఎన్నికల అధికారి, ఈఓ పిఆర్డి పద్మ నాభరెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించారు. శివ స్వప్న, బాబురెడ్డి పోటీ పడగా శివస్వప్న ఎన్నిక య్యారు. ఇటీవల ఉపసర్పంచ్ పదవికి శివస్వప్న రాజీనామా చేయడంతో ఎన్ని కలు అనివార్యమయ్యాయి. గతంలో వైసిపిలో కొన సాగిన బాబురెడ్డి ఇటీవల టిడిపిలో చేరి ఉప సర్పంచ్‌కు పోటీ చేశారు. మొత్తం 10 వార్డు మెంబర్లు ఉండగా ఆరు మంది శివస్వప్నకు మద్దతిచ్చారు. ఎన్నికలను పులివెందుల డిఎల్‌పిఒ రమాదేవి పర్యవేక్షించారు. అనంతరం ఉపసర్పంచ్‌గా శివస్వప్న గెలిచినట్లు ఎన్నికల అధికారులు ధ్రువపత్రాన్ని అంద జేశారు. గొడవలు జరగకుండా పోలీసులు పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉపసర్పంచ్‌గా ధ్రువపత్రాన్ని అందుకుంటున్న శివస్వప్న

### గోపవరం ఉప సర్పంచ్ ఎన్నిక నేటికి వాయిదా

**ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్ :** ఉద్రిక్తత పరిస్థితుల మధ్య గోపవరం పంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక హైడ్రామాగా కొనసాగింది. వైసిపికి చెందిన 14 మంది వార్డు మెంబర్లు, టిడిపి వర్గానికి చెందిన ఆరుమంది వార్డు మెంబర్లు హౌసింగ్ బోర్డ్‌లోని గోపవరం పంచాయితీ కార్యాలయంలో ఓటు వేయాల్సి ఉంది. ముందుగా టిడిపికి చెందిన వార్డు సభ్యులు పంచాయతీ కార్యాలయంలోనికి వెళ్లారు. ఉదయం11 గంటల సమయంలో వైసిపి వార్డు మెంబర్లు రెండు వాహనాల్లో పంచాయతీ కార్యాలయంలోకి వస్తుండగా కొందరు అల్లరి ముకలు దాడి చేయడంతో వైసిపి వార్డు మెంబర్లకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం గమనార్హం. అనంతరం డిఎస్‌పి భావన రాకతో వివాదం సద్దుమణిగింది. 12 మంది వైసిపి వార్డు మెంబర్లు లైవ్ వీడియోలో కలెక్టర్‌తో మాట్లాడడంతో అదనపు ఎస్‌పి ప్రకాష్ బాబు ఎన్నికల ప్రాంగణాన్ని చేరుకొని అక్కడ పరిస్థితులను పరిశీలించారు. కోరం సంఖ్యాబలం తక్కువవడంతో రిటర్నింగ్ అధికారి ఎన్నిక శుక్రవారానికి వాయిదా వేశారు. గోపవరం పంచాయతీ వైసిపి ఉపసర్పంచ్ అభ్యర్థి బీరం రాఘవరెడ్డిని పోలీస్ అధికారులు ప్రత్యేక వాహనంలో వారి ఇంటికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో శుక్రవారం జరిగే ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి.

## పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**

పట్నంలోని చెన్నారెడ్డి కాలనీ మసీద్ సమీపంలో నివాసం ఉంటున్న దాదాపు వంద పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగను పురస్కరించుకొని గురువారం వైసిపి ఉపాధ్యక్షుడు శశికాంత్‌రెడ్డి రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ చైర్మెన్ చిన్నప్ప, కోడి రమణ, నూరుల్లా తోఫా అందజేశారు. ముస్లిం మతపెద్దలు, వైసిపి నాయకులు నిరంజన్‌రెడ్డి, ఖాదర్, షఫీ పాల్గొని శశికాంత్ రెడ్డి సేవా భావాన్ని కొనియాడారు.

రంజాన్ తోఫా అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, చిన్నప్ప

**పబ్లిక్ నోటీసు**

ఇందుమూలంగా యావన్మంది ప్రజలకు తెలియజేయడమేమనగా నా క్లయింట్ అయినటువంటి శ్రీమతి కావేటి ఉదయ్ చంద్రిక W/o కావేటి రవి తన ఆస్తికి సంబంధించినటువంటి ఒరిజినల్ లింకు దస్తావేజులు నెం 1028/2014 మరియు 13008 /2019 ప్రయాణంలో ఉండగా పోగొట్టుకొని ఉన్నారు. సదర్ దస్తావేజులు మహారాజశ్రీ ప్రొద్దుటూరు, వేంపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు రిజిస్టర్ అయి ఉన్నవి. అంతట అ దస్తావేజులు పోయినవి. గ్రహించిన వెంటనే నా క్లయింట్ మీ సేవా చలానా నెం TALMD 0125 00514116 ద్వారా వేంపల్లె పోలీసు ద్వారా పిర్యాదు చేయడం జరిగింది. ఇప్పుడు నా క్లయింట్ తన యొక్క ఒరిజినల్ టైటిల్‌డీడ్‌తో పాటుగా సదరు పోయినటువంటి లింకు దస్తావేజులు యొక్క నకలుని సమర్పించి శుభమ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీ నందు లోన్ కొరకు అప్లికేషన్ పెట్టుకొని యున్నాడు. కావున సదరు షెడ్యూల్ దాఖలు ఆస్తిపై ఎవరిపైనను ఎటువంటి ఆక్షేపణలు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన వారం(7) రోజుల లోపు నన్ను గాని నా క్లయింట్‌ను గాని సంప్రదించగలరు.

**SCHEDULE**

Property situated at Y.S.R.Kadapa , kadapa registration district & vempally sub division with in vempalle Village polam & Panchayat area covered with in Sy.no : 509/2 , ward no :13, an extent of land measuring 80.00 Sq.Yards. Boundaries East: Main Rastha West: 6 feet Doodi Rastha North : Land sold by by Vemula Bhaskar South : Land of Buddaboyina obulesh.

**ABHILASH**
**Advocate,**
**Anathapuram. Cell: 9182247141**